## సీఎం కేసీఆర్‌కు సభకు తరలిరావాలి

● టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్



కేసీఆర్ సభను విజయవంతం చేయాలని కోరుతూ వార్డులో ప్రచారం చేస్తున్న గూడూరి ప్రవీణ్, తోట ఆగయ్య, జిందం చక్రపాణి

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 12: జిల్లా కేంద్రంలో ఈ నెల 17న నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్ కోరారు. జిల్లా కేంద్రంలోని 6, 23, 33, 36వ వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి పర్యటించారు. అదేవిధంగా 5, 34వ వార్డులలో కౌన్సిలర్లు దార్నం అరుణ, దార్ల కీర్తన ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి బొట్టుపెట్టి సీఎం సభకు రావాలని కోరారు. ఇక్కడ కౌన్సిలర్లు గుండ్లపల్లి రామానుజం, భూక్యా రెడ్డినాయక్, అన్నారం శ్రీనివాస్, కల్లూరి రాజు, రాపెల్లి లక్ష్మీనారాయణ, కల్లూరి లత, సయ్యద్ సీమాబేగం, గడ్డం లత, ఆకుల కృష్ణ, సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ డైరెక్టర్ బైరి ప్రభాకర్, పట్టణ ఉపాధ్యక్షుడు ఎండీ సత్తార్, కార్యదర్శి మ్యాన రవి, బీఆర్ఎస్‌వై పట్టణాధ్యక్షుడు సుంకపాక మనోజ్‌కుమార్ ఉన్నారు.

## గంజాయిని తరలిస్తున్న ఇద్దరి అరెస్టు

● 4 కిలోల ఎండు గంజాయి స్వాధీనం



గంజాయి నిందితులను చూపుతున్న ఎస్ఐ సుధాకర్, సిబ్బంది

ఇల్లంతకుంట, అక్టోబర్ 12: గంజాయిని తరలిస్తున్న ఇద్దరిని పోలీసులు పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి 4 కిలోల ఎండు గంజాయి, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ దాస సుధాకర్ మాట్లాడారు. మండల కేంద్రంలోని అనంతారం రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు అనుమానాస్పదంగా కనిపించిన ఇద్దరిని తనిఖీ చేయగా 4 కిలోల ఎండు గంజాయి లభ్యమైంది. మండలంలోని తిప్పాపూర్‌కు చెందిన దమ్మని నవీన్ హైదరాబాద్‌లోని రోహన్ వద్ద కొంత కాలంగా గంజాయి కొనుగోలు చేసి కరీంనగర్, ఇల్లంతకుంట మండలంలో విక్రయించేవాడు. ఇందులో భాగంగానే 4 కిలోల గంజాయిని తీసుకొచ్చి గ్రామంలోని తన పాడుబడిన ఇంట్లో నిలువ చేశాడు. గంజాయిని తన తమ్ముడైన దమ్మని అరవింద్‌తో కలిసి విక్రయించేవాడు. గతంలో కరీంనగర్ వన్ టౌన్‌లో వీరిపై కేసు నమోదు కాగా నవీన్ ఇప్పటికీ పరారీలోనే ఉన్నాడు. గురువారం ఇంట్లో దాచిన గంజాయిని తరలించే క్రమంలో పట్టుబడ్డారు. పట్టుబడిన గంజాయి సుమారు రూ.4 లక్షల విలువ ఉంటుంది. గంజాయితోపాటు బైక్, మొబైల్, అరవింద్, నవీన్‌ను అరెస్టు చేసి తహసీల్దార్ ఎదుట హాజరు పరిచారు. గంజాయిని పట్టుకున్న హెడ్ కానిస్టేబుల్ ఫసియొద్దీన్, దేవేందర్ రెడ్డి, భూమయ్య, కానిస్టేబుల్ తిరుపతి, మధు, అనిల్, లక్ష్మీనారాయణ, బాబు చందర్‌ను ఎస్ఐ అభినందించారు.

## 'కవిత'కు ఘన స్వాగతం పలుకుదాం

జమ్మికుంట, అక్టోబర్ 12: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శనివారం జమ్మికుంటలో జరిగే బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటున్నారని, పట్టణానికి రాబోయే 'కవిత'కు ఘన స్వాగతం పలుకుదామని మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. మన సంస్కృతీసంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మను గొప్పగా నిర్వహించుకుందామని, 'కవిత'తో వేడుకల్లో పాలుపంచుకుందామని పేర్కొన్నారు. భారీ సంఖ్యలో మండలం, పట్టణంలోని మహిళలు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. జమ్మికుంట పట్టణంలోని శివాలయం ఆవరణలో బతుకమ్మ వేడుకలకు మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయగా, ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.



ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేటలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు



గంభీరావుపేట మండలకేంద్రంలో సీఎం సభను విజయవంతం చేయాలని ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నేతలు

## సీఎం సభను విజయవంతం చేయాలి

● బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

● ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ నేతల ప్రచారం

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 12: ఈ నెల 17న సిరిసిల్లలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పిలుపునిచ్చారు. గురువారం నారాయణపూర్, సింగారం, బండలింగంపల్లి, కోరుట్లపేట, బొప్పాపూర్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, ఏఎంసీ చైర్మన్ ఎలుసాని మోహన్, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు అందె సుభాష్, కుంబాల మల్లారెడ్డి, కొండ రమేశ్‌గౌడ్, గొల్లపల్లి నర్సింహారెడ్డి, నమిలికొండ శ్రీనివాస్, ఎండపల్లి క్రాంతి, లోకుర్తి బాలమల్లు, సింగారం మధు, తడుకల దేవరాజు, కొత్తపల్లి దేవయ్య, కొత్తపల్లి నర్సింలు, కొండాపురం బాల్‌రెడ్డి, ఇల్లెందుల శ్రీనివాస్‌రెడ్డి, ల్యాగల సతీశ్‌రెడ్డి, పిల్లి కిషన్, తదితరులు ఉన్నారు.

గంభీరావుపేట, అక్టోబర్ 12: ఈ నెల 17న సిరిసిల్లలో నిర్వహించే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నేతలు ప్రచారం నిర్వహించారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వివరిస్తూ కేసీఆర్ సభకు హాజరుకావాలని కోరారు. ఇక్కడ జడ్పీటీసీ విజయ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, సర్పంచులు రాజిరెడ్డి, అంజమ్మ, పావని, ప్యాక్స్ వైస్ చైర్మన్ రామాంజనేయగౌడ్, ఎంపీటీసీ అంజిరెడ్డి, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, రాజారాం, గంద్యాడపు రాజు, వెంకట్‌యాదవ్, దేవేంద్రం, తిరుపతిరెడ్డి, నాగరాజు, ఆనందం తదితరులు ఉన్నారు.

ముస్తాబాద్, అక్టోబర్ 12: సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభకు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని పోత్గల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పోత్గల్‌లో గురువారం పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఇక్కడ సర్పంచ్ తన్నీరు గౌతంరావు, ఎంపీటీసీ కొండని బాలకిషన్, గ్రామ శాఖ అధ్యక్షుడు బాలనర్సు, నాయకులు పారిపెల్లి శ్రీనివాస్, విశ్వనాథం, రాంచందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి, అక్టోబర్ 12: కేసీఆర్ సభను విజయవంతం చేయాలని రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు ఎడ్ల సాగర్, బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేశ్‌నాయక్ అన్నారు. గురువారం బీఆర్ఎస్ శ్రేణులతో వీర్నపల్లిలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ యూత్ వింగ్ నాయకులు సభకు అధిక సంఖ్యలో పాల్గొనాలని పేర్కొన్నారు. ఇక్కడ జడ్పీ కో-ఆప్షన్ చాంద్‌పాషా, సర్పంచ్ లింగం, మండల కో-ఆప్షన్ ఉస్మాన్, నేతలు శ్రీరాంనాయక్, రాజేశ్‌బాబు, భగవంతం, రామస్వామి, నాగరాజు, అంజయ్య, రమేశ్, రాజు, అజయ్, లక్ష్మణ్, దేవేందర్, విష్ణు, బీఆర్ఎస్ యూత్ నాయకులు ఉన్నారు.



ముస్తాబాద్ మండలం పోత్గల్‌లో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్



వీర్నపల్లిలో మాట్లాడుతున్న బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేశ్‌నాయక్

# ప్రగతి పథంలో చందుర్తి

● ఉమ్మడి రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితులు

● స్వరాష్ట్రంలో అన్నిరంగాల్లో ఆదర్శం

చందుర్తి, అక్టోబర్ 12: గతంలో నక్సలైట్ ప్రాబల్య ప్రాంతమైన ఆ మండలం ఇప్పుడు ప్రగతి పథంలో పయనిస్తున్నది. ఒక్కప్పుడు అభివృద్ధి అంటే ఎరుగని మెట్ట ప్రాంతమైన చందుర్తి మండలం నేడు అన్నిరంగాల్లో ఆదర్శంగా నిలుస్తున్నది. గతంలో గుంతలమయమైన రోడ్లు, సరైన విద్య, వైద్యం కూడా లేని ఆ మండలం నేడు ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తున్నది. సాగు రంగంలో దుర్భిక్ష పరిస్థితులు ఎదుర్కొన్న మండలం స్వరాష్ట్రంలో కాలువల ద్వారా భూమికి బరువైన పంటలు పండిస్తున్నది. కాగా, నేడు రైతుల సంక్షేమం కోసం రైతు వేదికలు, పిల్లల శారీరక దృఢత్వానికి తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, చెత్తను పారబోయడానికి డంప్‌యార్డులు, ఎవరైనా చనిపోతే ఆఖరి మజిలీ కోసం వైకుంఠధామాలు, పచ్చదనం పెంపు కోసం పల్లె ప్రకృతివనాలు, మెరుగైన వైద్యం కోసం పల్లె దవాఖానలు, మిషన్ కాకతీయలో భాగంగా చెరువుల ఆధునీకరణ, నూతన గ్రామ పంచాయతీ భవనాలు పల్లెల పురోగతికి తార్కాణంగా నిలుస్తున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన చందుర్తి మండలం, తెలంగాణ ఏర్పడ్డాక ఎంతో అభివృద్ధి చెందింది. దీంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది.



మూడపల్లిలోని వైకుంఠధామం

### నాటికి, నేటికి ఎంతో తేడా

తెలంగాణ రాష్ట్రం రాకముందు పల్లెల పరిస్థితి దుర్భరంగా ఉండేది. స్వరాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయి. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో పల్లెల్లో కూడా ఎన్నో ఉపాధి పనులు దొరుకుతున్నాయి. స్వరాష్ట్రంలో పరిపాలన బాగుంది. అభివృద్ధిలో నాటికి, నేటికి ఎంతో తేడా ఉంది.

**- నల్ల గణేశ్, సనుగుల గ్రామం**

### వలస బాధ తప్పింది

ఒక్కప్పుడు ఉపాధి లేక గల్ఫ్‌కు వెళ్లెది. సాగు నీరు లేకపోవడంతో వర్షధార పంటలే ఆధారం. దీంతో ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లడం అనివార్యం అయ్యేది. తెలంగాణ రాష్ట్రంలో పథకాలు, అభివృద్ధి పనులు జరుగడంతో గ్రామ రూపురేఖలు మారిపోయాయి.

**- మర్రిపల్లి నర్సయ్య, మూడపల్లి**







మూడపల్లిలోని డంపింగ్ యార్డు, రైతు వేదిక, పల్లె ప్రకృతివనం